కథ

పొద్దున్నే ముదురు దొండకాయలు ఉడకబెట్టి, ఉల్లి మసాలా కూర చెయ్యాలనుకోవడం నాది త ్పు. ఆనక అవి ఎంతటికీ ఉడకకపొయ్యే సరికి, గడియారం వేపు చూ స్తూ-ఆఫీసు వేళ కాంగానే, ఈయనగారి చిందులు ఏ స్థాయికి చేరుకు టాయో జ్ఞాపకం తెచ్చుకుని, దుఃఖ పడటం కూడా తప్పే!

బాత్‌రూమ్‌లో టవలు పెట్టాను. వే ్ళ తొలి పాను. స్నానానికి యింకా వెళ్ళరేం, య పెద్దమనిషి? అనుకుంటూ హాలులోకి చూశాన

హాలులో దక్షిణం గోడకున్న ఎత్తు ికీలోకి తొంగి తదేకంగా చూస్తున్నాడాయన వెనుక యింటి లోగిలిలో- ఎవరి యింటికేనా ాలంటే చుట్టూ తిరిగి-ప్రక్క వీధిలో నుంచి పో ్సిందే.

ఆ కిటికీ చాలా ఎత్తు-పైగా మాది ేడ మీది యిల్లు. మా ఆయన వేళాకోళం చేస్ టారు. ''పొట్టి బుడంకాయ'' అని. నాక కిటికీ లోనుంచి వెలుపలి దృశ్యాలు చూడా ి వున్నప్పుడు కదా-పొడుగు మునక్కాయ, పొ బుడంకాయ అని ఈయన అనడం.

''ఏమండోయ్! మీ పరధ్యానం ంగారం గానూ! స్నానం చేసిరండి...'' అంటూ ేశాను. ఇల్లుగలవాళ్ళు మంచి వాళ్ళు. బాత్‌రూమ్ కూడా వో కిటికీ పెట్టించారు కాదు-మిక్సీలో సాలా ముద్ద వేసుకుంటూ, అనుకున్నాను.

నా కేకకి జవాబుగా, ' దుగో వస్తున్నా!...భోజనం క్షణాల్లో వ గించుకొస్తా...స్నానం వడ్డించే య్,'' అంటూ-యింకా గోడకి కొట్టిన క్యాల ర్‌లా, ఆ కిటికీనే పట్టుకు వ్రేలాడుతూ అన్నారా న.

''ఉత్త గవాక్ష పక్షి!''

ఆయన పరధ్యానంగా, భోజనం చే , ఆఫీసుకి వెళ్ళిపోయాక-నాకేమిటో వెలితిగా అనిపించింది.

రేపు శ్రావణమాసం వస్తే-పదేళ్ళ తోంది పెళ్ళయి. కాని, యింట్లో వస్తువులు అటూ యిటూ చిందర వందర చేసి, యిల్లు తీసి ందిరి వేసే పిల్లలే లేరు...అయినా, ఆయన ిలా యింట్లో కిటికీ మాత్రమే పట్టుకొని వ్రే డుతున్నాడూ అంటే- అదీ, నా అదృష్టమే-ఆయ ఔదార్యమే.

పిల్లలు లేరన్న బెంగ కొత్తది కాదు కను , విచారించడం కూడా రొటీనే. అంతలో క దుర్గ వచ్చింది. అది క్షణాల్లో అంట్లుతోమి, యిల్లు తుడిచి, చీపురు అవతల పారేసి ళ్ళిపోతుంది...గొప్ప పొలిటికల్ లీడర్, చాలా ్యపకాలుంటాయి దానికి. ఒక చిన్న యిన్‌ఫ మేషన్ బ్యూరో లాంటిది అది.

''వెనుక లోగిల్లోకా, అమ్మా?...'' టూ నా ప్రశ్నకి అది ఒక సినిమా స్టార్ లెవెల్లో ్యసి-

''రంభా, ఊర్వశీ, మేనకా లాంటి సినిమా యీరోయిన్లంతా ఆమె ముందు బలాదూర్ అనుకో...గొప్ప చెమాచెమ్ వచ్చింది లే...యీ మద్దినే...జాగ్రత్తమ్మోయ్! హాల్లో కిటికీకి తలుపులు మూసి, మేకులు కొట్టించెయ్...అయ్యగారినలా అనకూడదనుకో'' అంటూ, కాలిపాంజేబులు-సినిమాలో పనమ్మాయిల్లాగ-శ్రవణపేయంగా చప్పుడు చేసుకుంటూ వెనుదిరిగి, అదోలా నవ్వి-వెళ్ళిపోయిందది. దొంగ భడవ.




> ''థాంక్యూ డియర్...ఆ కుటుంబానికి ఏం సాయం చేద్దునా? అనుకుంటూ నేను కాలయాపన చేశాను. నువ్వే నయం. వాళ్ళను చూసి వచ్చావు. వాళ్ళది చాలీ చాలని జీతం అనలేంగానీ, సంసారం పెద్దది పాపం!'' అన్నారాయన.

నాకు, అన్నం కంఠం దిగలేదు. దిగులుగా వుంది. కోపంగా వుంది. దుఃఖంగానూ వుంది! కిటికీ దగ్గరికో స్టూలు లాక్కొని చూద్దాం అనుకున్నా...కాని, యింతలో-సంగీత సాధన చేయించడం కోసం సుందరీబాయిగారొచ్చేసింది.

''ఏమిటో 'డల్'గా వుందండీ...సాధన చెయ్యలేను..కాఫీ కలిపి తెస్తానలా కూర్చోండి'' అన్నాను.

''సరే! బియ్యం చేటలో పోసుకురండి...అవి ఏరుతూ టీవీ ముందు కూర్చుందాం...'' అన్నదామె.

''వెనుక లోగిల్లో మీరెవ్వరికీ పాఠాలు చెప్పరనుకుంటూ'' అన్నాను బియ్యం చేట ఆమెకందిస్తూ.

''అంత స్తోమత, శ్రద్ధా వున్నవాళ్ళు లేరండీ అక్కడ. కొందరేమో బ్యాచిలర్స్, ఒక కుటుంబం లోవర్ మిడిల్ క్లాసు...యింకా ఎవరో..ఎవరో వుంటారు. పగలు నిద్రపోయి, రాత్రి చాంద్రాయణం చేసే షోకు రకాలు..'' అంటూ సుందరీబాయి కాఫీ త్రాగటంలో నిమగ్నమైపోయింది!

ఏదో జ్ఞాపకం వచ్చినట్లు ''ఈ కాలంలో సాధ్యం కానిది లేదమ్మా!...సూపర్ స్పెషాలిటీస్‌లో కొత్తగా 'సంతాన వరదాన మందిరం' అంటూ ఒక స్పెషల్ బ్రాంచీ తెరిచారు- డాక్టరు మండోదరి అంట'' ఆమె అలా చెప్పుకుపోతూంటే నాకు వంటిమీద తేళ్ళూ జెర్రులూ ప్రాకుతున్నట్లు అనిపించింది.

''నాలాంటి వాళ్ళకోసం యిలాంటి డాక్టరమ్మలు బోర్డులు పెట్టుకోడం కేవలం డబ్బు గుంజటానికే. మనరాతలో పిల్లలు లేరు. యిక మాటాడకు అంటారీయన'' అన్నాను నిర్లిప్తంగా.

మా శ్రీవారి కొత్త హాబీ- 'కిటికీ' గురించి యీమెతో చెప్పాలీ అనుకున్నానుగానీ, యీమె గానకచేరి పెట్టి మరీ అందరికీ చెప్పేస్తుంది. 'కడుపు చించుకుంటే, కాళ్ళమీదా అన్నట్లు అయిపోతుంది అని వూరుకున్నాను.

సుందరీబాయినటు వెళ్ళనిచ్చి, ఇక వుండబట్టలేక స్టూలు లాక్కొని- పడితే పడ్డాలే అని కాళ్ళెత్తి, ధైర్యం చేసి వెనుకింటి దృశ్యమాలికను పర్యవేక్షించాను.

నేనూహించిన రసగంధాయణం ఏమీ కనబడలేదు. ఓ యిల్లాలు- ఆమె పిల్లల్ని సముదాయించలేక సతమతమైపోతూ వుంది. మూకీ చిత్రంలాగుంది అంతా...

అదుగో అటు చూడండి- ఆ నలుగురిలోనూ చిన్నది ఉడుత పిల్లలాగుంది. కాని, తల్లిని దేనికోసమో సతాయిస్తున్నట్లుగా వుంది. ఆమె విదిలించుకుంటున్నది. మిగతా పిల్లలు ఆ ప్రక్కనే కొబ్బరిమట్ట పెట్టి క్రికెట్ ఆడేసుకుంటున్నారు. బక్కగా మరీ మాసిపోయినట్లున్నారు. స్నానాలు చేయించి, కొత్తబట్టలు వేయకూడదా? ఆ తల్లి...అరె...ఆ చిన్న పిల్ల పాదాలు నేలమీద మొత్తుతూ పేచీలు పెడుతూ వుంటే-విద్దెం చేస్తున్నట్లు- చిన్ని కృష్ణుడు డాన్స్ చేస్తున్నట్లూ లేదూ? నేను ఆ రంభో, ఊర్వశో- ఆ ఉద్యోగప్పక్షి కోసం వెదకడం మరిచిపోయాను. ఈ చిన్నారిని చూడటంలో మునిగిపోయాను.

''ఒక లోవర్ మిడిల్‌క్లాస్'' అన్న సుందరీబాయిగారి మాటలే జ్ఞాపకం వచ్చాయి. ''సంతానలక్ష్మి అనుకోండి ఆ యిల్లాలు. గాని, ఆ ఇంటి యజమాని మాత్రం కుచేలుడు. పైగా రోగిష్టి. అన్నట్లు మీ ఆయనగారి ఆఫీసులోనే అతగాడి ఉద్యోగం'' అంటూ చెప్పిందామె...

ఆ చిన్నారిని ఒక్కసారి ఎత్తుకొని, ఎదకు హత్తుకోవాలి అనిపించింది. ''పాడు దేవుడు నాకే అలాంటి పాపాయిని స్తేనా? రోజుకో నేతి దీపం వెలిగిం దాన్ని'' అనుకుంటూ, స్టూలు దిగి యంత్రావతుగా, వంటింటి స్టీలు డబ్బా తీసి-సున్నుండలు నాలుగు, జంతికల్ పదీ- ఓ క్యారీ బ్యాగ్‌లో పడేసుకున్నాన ఆయన సొరుగులు తీసి చాక్లెట్లు గుప్పెడు అందుకున్నాను. పిల్లలు ఎవ చ్చినా, యివన్నీ పంచుతాం...మాకి సరదా...అదేదో తృప్తి!

నన్ను చూస్తూనే, ఆమె...పేరు కామే రిట, ఆనక తెలిసింది-ఆశ్చర్య పోయి పిల్లలు ఎందుకో తెలియని ఆశతో చుట్టూ మూగారు...

పరిచయం చేసుకున్నాను. ఆమె కంగా నన్ను కొంచెం వివశను చేసి నేను...అదిగో ఆ పైన గోడకి వున్న వెంటిలేటర్ వుందే, ఆ యింటి అంకుల్‌గారి దగ్గర్నుంచి వ స్తున్నానని చెప్పా ను. మీ వారూ, మా ఆయనా 'కొలీగ్స్' అన్న సంగతి గుర్తు చేస్తూ, ఆమె వారి స్తున్నా వినకుండా, పిల్లలికి నేను తెచ్చిన నాలుగూ పంచిపెట్టాను. ఆఖరు దాని పేరు 'జ్యోతి'ట. అచ్చం దీపం లాగే వుంది. ఆప్యాయంగా ఎత్తుకు న్నాను.

''థ్యాంక్స్ ఆంటీ...స్వీట్స్ తెచ్చారు. మీ బర్త్‌డేనా ఏంటి?'' అంటూ అడిగింది.

''కాదమ్మా! మీ కిటికీ అంకు ల్‌ది బర్త్‌డే'' అన్నాను ఆశ్చర్యం దాచుకుంటూ. ''ఆయనకి పిల్లలంటే మహా యిది. అందుకే యివన్నీ...మరోలా అనుకోకండి...' అంటూ, ఆ చిన్నదాన్ని ఎత్తుకునే ''వ నండీ!'' అంటూ వెనుదిరిగాను.

ఆమె ఆనందంగానే కాని, కొంచెం యంగా నవ్వింది.

''అది వుత్త కోతిపిల్ల...దాన్ని వదిలి పొండి...మీరుంచుకోలేరు'' అన్నద పిల్లను యించుమించు లాగేసుకుంది. నాకు మనస్సు చివుక్కుమంది. ఎందుకో తెలియదు.

★★★





శ్రీవారొస్తూనే ఎదురెళ్ళి, ''మీ జ్యోతి చాలా గడుసు పిల్ల సుమండీ!'' అన్నాను. ఆయన కంగుతిన్నారు. ''జ్యోతిలక్ష్మి లేదు సిల్కుస్మితా లేదు'' అన్నారు నవ్వేసి.

నేనూ నవ్వేసి, ''భుజాలు తడుముకోకండి'' అన్నాను కాఫీ, టిఫినూ పెట్టి జరిగిందంతా చెప్పాను.

''థాంక్యూ డియర్...ఆ కుటుంబానికి ఏం సాయం చేద్దునా? అనుకుంటూ నేను కాలయాపన చేశాను. నువ్వే నయం. వాళ్ళను చూసి వచ్చావు. వాళ్ళది చాలీ చాలని జీతం అనలేంగానీ, సంసారం పెద్దది పాపం!'' అన్నారాయన.

''అభిజాత్యం వున్నవాళ్ళు. మనం ఏదేనా సాయం చేసినా బాధపడతారు'' అన్నారాయన. ''ఆ కిటికీలో నుంచి జ్యోతిని చూస్తానా? నాకు దాన్నెత్తుకొచ్చేయాలనిపిస్తుంది''

''నా నోటిలో మాట అన్నారు మీరు. ఇంత కాలం నా మనసులో మూసుకుపోయిన ఓ కిటికీ తెరిచినట్లయింది. ఈ కిటికీలో నుంచి తొంగి చూడటంలో మీకు నేనూ ఏమీ తీసిపోను'' అన్నాను. ఇద్దరం ఒకటే అని నవ్వాను నిండుగా.

తోటివారిని, సాటివారిని మానసికంగా ఆదుకోడం ఎలాగో మాకు తెలియదు కాని యిప్పుడీ కామేశ్వరమ్మగారి కుటుంబాన్ని ఆదుకోవాలనిపించింది. పరిమిత కుటుంబం. చింతలేని సంసారం లాంటి కబుర్లు చెప్పటం కాదు. ఆ మాటలు వాళ్ళకీ తెల్సునన్నారాయన-ఏదో ఆలోచనలను బయటికి అప్పగించే స్తున్నట్లు.

''మనం ఆ జ్యోతిని పెంచుకుందామండీ'' అన్నారొక నిర్ణయానికి వచ్చినట్లు.

''కిటికీ తెరిచా. హోయ్! అన్నాను కదాని ద్వారాలే తెరిచేస్తున్నారా? నిరాశ పడం కదా? నువ్వు'' అన్నారు అనుమానంగా.

''విద్యా బుద్ధులు చెప్పిస్తాం అంటే వద్దంటారా? వాళ్ళు అమ్మా, నాన్నా అయితే, మనం మమ్మీ, డాడీలం అవుదాం. లెటజ్ ట్రయ్'' అన్నాను. 'లెటజ్ ట్రయ్' అన్న మాటను అచ్చం మావారు అన్నట్లే అనుకరిస్తూ. 'లెటజ్ ట్రయ్' అన్నారాయన. ఆనందంలో మాకు తెలియకుండానే, మా తనువులు ఏకమైనాయి. ఇద్దరం విడిపోయి, కిటికీలోకి, స్టూలు ఎక్కి మరీ తొంగిచూశాం జమిలిగా.

జ్యోతి-''హ్యాపీ బర్త్‌డే అంకుల్'' అంటూ గొంతు చించుకొని అరుస్తోంది క్రింద నుంచి.

★

**వీరాజ్**